
# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 30 జూన్, 2024 | పేజీలు : 04


## సిఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సిఎం రేవంత్ రెడ్డి వరంగల్,హన్మకొండ కాకతీయ టెక్స్‌టైల్స్ పార్క్ పరిశీలనలో భాగంగా జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పుష్ప గుచ్చం అందజేసి సిఎం రేంవత్‌కు ఘనంగా స్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా గెలిచి తొలిసారి గ్రేటర్ వరంగల్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సందర్భంగాఉమ్మడి వరంగల్ పర్యటన సందర్భంగా అటవిశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో గండ్ర సత్యనారాయణరావు సిఎం రేవంత్‌రెడ్డితో కలిసిపాల్గోన్నారు. ఆయన వెంటా మంత్రులు,సీతక్క, కొండ సురేఖ,ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి,కడియం శ్రీహరి నాయిని రాజేందర్ రెడ్డి,కెఆర్ నాగరాజు లు ఉన్నారు.

# సిఎంగా తొలిసారి రేవంత్ పర్యటన

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన శనివారం హుషారుగా సాగింది. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు చేరిన ముఖ్యమంత్రి నేరుగా హెలిక్యాప్టర్ ద్వారా వరంగల్ జిల్లా గీసుకొండ మండల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు వద్దకు చేరుకున్నారు. హెలిక్యాప్టర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు వచ్చారు. హెలిప్యాడ్ వద్ద జిల్లా మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి రవి గుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎంపి కడియం కావ్య, ఎంఎల్‌ఏలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, మురళి నాయక్, యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావులు సిఎం పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

**టెక్స్‌టైల్ పార్కును పరిశీలించి సిఎం**
**వన మహోత్సవం లోగో ఆవిష్కరణ**

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును సందర్శించిన సిఎం రేవంత్ మంత్రులతో కలిసి మన మహోత్సవం లోగోను ఆవిష్కరిచారు. మొక్కలు నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం టెక్స్‌టైల్ పార్కు ఆవరణలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పనుల పురోగతిని సిఎంకు వివరించారు. టెక్స్టైల్ పార్కు ఆవరణలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో సిఎం మాట్లాడారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు వలన ఉమ్మడి వరంగల్ జిల్లా పారిశ్రామిక అభివృద్ధి చెందుతుందని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. ప్రభుత్వపరంగా పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని కంపెనీల ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. భూ నిర్వాసితుల సమస్యపై చర్చించిన సిఎం సాధ్యమైనంత త్వరగా ఇండ్ల స్థలాలను, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలని అన్నారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయాలని మంత్రి సురేఖకు సూచించారు.

**ఇష్టారీతిన ఆసుపత్రి నిర్మాణ వ్యయం పెంచడంపై ఆగ్రహం**

వరంగల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించి సిఎం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్మాణ విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై అధికారులను ప్రశ్నించారు. ఎలాంటి అప్రూవ్ లేకుండా రూ.1100 కోట్లు ఉన్న అంచనా వ్యయాన్ని రూ.1726 కోట్లకు ఎలా పెంచుతారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో కేవలం మౌఖిక ఆదేశాలతో రూ.626 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని అసహనం వ్యక్తం చేశారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సిఎం ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు సిఎం తేల్చి చెప్పారు.



**హుషారుగా సాగిన పర్యటన**


మధ్యాహ్నం 1.15 గంటలకు మెగా టెక్స్‌టైల్ పార్కు వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ఆద్యంతం హుషారుగా సాగింది. ముఖ్యమంత్రిగా తొలిసారి జిల్లాలో అడుగు పెట్టడంతో ఉమ్మడి జిల్లా మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క, ఎంఎల్‌ఏలు, పార్టీ శ్రేణులు అడుగడుగున ప్లెక్సీలు, హోర్డింగ్‌లతో రేవంత్‌కు స్వాగతం పలికారు. టెక్స్‌టైల్ పార్కు వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో సమీక్ష సమావేశంలో ఎంజిఎం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనుల పరిశీలనలో మంత్రులు, ఎంఎల్‌ఏలతో సరదాగా నవ్వుతూ హుషారుగా సిఎం రేవంత్ ముందుకు సాగారు.

## ప్రైవేట్‌లో ఫీజుల దోపిడిని నియంత్రించాలి




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల దోపిడిని నియంత్రించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని స్థానిక కొమురయ్య భవన్ లో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రన చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో ఈ సంవత్సరం ఒక్కొక్క తరగతికి 4000 రూపాయల ఫీజులను పెంచారని అన్నారు. పేరెంట్స్ కమిటీ తీర్మానం లేకుండా, విద్యాశాఖ అధికారులకు తెలియకుండా విచ్చలవిడిగా ఎల్ కే జి నుండి పదవ తరగతి వరకు ఫీజులను పెంచడం జరిగిందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో బుక్స్ అమ్మడం జరుగుతుందని అన్నారు. వెయ్యి రూపాయలకు అందుబాటులో దొరికే పుస్తకాలకు ఎనిమిది వేల రూపాయలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. వెంటనే జిల్లా విద్యా శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. పెంచిన ఫీజులను తగ్గించకపోతే ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో తనిఖీలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, మాతంగి దిలీప్, ఇందరపు అరవింద్, కళ్యాణ్ రక్షిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకులో కుళ్ళిపోయిన ఎలుక



### స్కూలు ముందు పేరెంట్స్ ఆందోళన

**ప్రజాపక్షం/కొల్చారం:** పిల్లలకు విద్యా బుద్దులు నేర్పి ప్రయోజకులని చేసే ఉపాధ్యాయులు వారి యోగా సంక్షేమాల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉదంతం శనివారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని రాంపూర్ గ్రామం లో 1 నుండి 7వ తరగతి వరకు యుపిఎస్ పాఠశాల లో 60 విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. అయితే వీరికి భోదించడానికి ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ తో పాటు ముగ్గురు ఉపాధ్యాయ్యినీలు ఉన్నారు. కాగా ఉదయం నుండి పరిసర ప్రాంగణం మంతా దుర్వాసన రావడం తో విద్యార్థుల తల్లి తండ్రులు ఒక్కొక్కరుగా పెద్ద ఎత్తున పాఠశాల కు చేరుకొన్నారు. పిల్లలు మధ్యహ్న భోజనం తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులో కుళ్ళిపోయిన ఎలుక నీటిలో పడి ఉంది. దిన్ని గమనించిన తల్లి తండ్రులు వాటర్ ట్యాంకును శుభ్రం చేయించకుండా నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయునీపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. విషయాన్నీ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి నిలకంఠం దృష్టికి తీసుకెళ్లి ఫోన్ సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న ఎంఈఓ కుళ్ళిన ఎలుక ఉన్న వాటర్ ట్యాంకును పరిశీలించారు. అనంతరం పిల్లల తల్లి తండ్రులను సముదాయించి వాటర్ ట్యాంకులో ఎలుక పడటానికి కారణమైన నిర్లక్ష్యం చేసిన ప్రధానోపాధ్యాయునీపై ఆగ్రహం వ్యక్త చేశారు. సత్వరమే ట్యాంకును శుభ్రపరిచాలని ఆదేశించారు. పిల్లల కేమైనా ప్రధానోపాధ్యాయునీపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలకు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని ఎంఈఓ దృష్టికి తీసుకురాగా అడ్డమైన బిజినెస్ లు బందు చేసుకో అంటూ హెచ్ఎం ను హెచ్చరించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ప్రధానోపాధ్యాయుడు తన స్వంత బిజినెస్ పై దృష్టి పెడుతున్నారు తప్ప విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.



# మీసేవ కేంద్రాల ఏర్పాటుకు మహిళ సంఘాల ఎంపిక

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు మరింత చేయూత అందించేందుకు మహిళాశక్తి పథకం అమలు చేస్తుం దని ఎంపిఎం దేవానంద్ తెలిపారు. శనివారం హను మకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని భరత మాత మండల సమాఖ్య భవనంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు మైక్రో ఎంటర్‌ప్రైజెస్, స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ ఆవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళ శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్ మెంట్ వంటి 14 రకాల జీవనోపాధులకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో పటు యూని ట్లకు సంఘాలు, సభ్యులను గుర్తించా మని, నాలుగు మీసేవ కేంద్రాల నిర్వ హణ గ్రామైక్యా సంఘాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. మండలంలోని మాణిక్యాపూర్ సంతోషిణి గ్రామైక్యా సంఘం, గట్లనర్సింగాపూర్ అమృత సాయి గ్రామైక్యా సంఘం, వంగర మదర్ థెరిస్సా గ్రామ ఐక్య సంఘం, మల్లారం సంతోషిని మాత గ్రామైక్యా సంఘాలను మీసేవ కేంద్రాల ఏర్పాటుకు ఎంపిక చేసినట్లు తెలి పారు. ఆయా సంఘాలలోని సభ్యుల నుండి దరఖా స్తుల స్వీకరిస్తామని అన్నారు. సభ్యులు స్థానికులై ఉండి, ఇంటర్, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి 21 నుండి 45 వయస్సు వారు అర్హులని తెలిపారు. జూలై



10 వరకు ఎంపికల ప్రక్రియ పూర్తిచేసి శిక్షణకు ఇవ్వనున్నట్లు తెలిపారు. మీసేవ కేంద్రాల ఏర్పాటుకు ఎంపిక చేసిన సంఘాల సభ్యులు దరఖాస్తులను గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు, సిఏలకు అందించాలన్నారు. మీసేవ కేంద్రాలను నిర్వహణకు ఒక నెల శిక్షణ ఇచ్చి రూ. 2లక్షల 50వేల రుణం అందించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ పంచాయితీ, ప్రభుత్వ పాఠశాల, రైతు వేదికలు, అంగన్వాడీ సెంటర్లు, ఇతర ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిం చారు. మండలంలోని వంగరలో సోలార్ యూనిట్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు వచ్చాయని, యూనిట్ కింద 4కోట్లు రుణం అందించనున్నట్లు తెలిపారు.

## రవియాదవ్ కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




ప్రజాపక్షం/ఆత్మకూరు: మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బొల్లెబోయిన రవి యాదవ్ తల్లి కేతమ్మ కొద్ది రోజు క్రితం మృతి చెందడంతో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలు సుకున్నారు. చల్లా వెంట మండల పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, నాయకులు కాంతాల కేశవరెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రేవూరి, ఇనుగాల



ప్రజాపక్షం/ఆత్మకూరు : మండలంలోని పలు వురు మృతుల మృతుల కుటుంబాలను పర కాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,కుడ చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి పరామర్శిం చారు.ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్య రాజు భార్య రజిత మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అలాగే ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత, పారిశ్రామిక వేత్త నాయినేని సంపత్ రావు తండ్రి రామారావు మృతి చెందగా సంపత్‌రా వును పరామర్శించారు.అలాగే ఆత్మకూరు మండలానికి చెందిన బుచ్చి కొండ మల్ల రెడ్డి, కామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయ కులు ఎలగొండ లింగమూర్తి తల్లి సాంబమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవిందర్, నాయకులు మార్క రజినీకర్ గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ సర్పంచ్ నాగెల్లి సామ్యేల్, బరుపట్ల కిరీటి, తనువుల సందీప్ పాల్గొన్నారు.

## వాజేడు ఎస్ఐకి సన్మానం

ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు పోలీస్‌స్టే షన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన హరీ ష్‌కు కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల నాయకులు శని వారం శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలి పారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానాన్ని పెంపొందిస్తూ యువత చెడు మార్గం వైపు వెళ్ళకుండా అవేర్‌నెస్ కల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్‌బాబు, ములుగు జిల్లా ప్రధాన కార్య దర్శి కాకర్లపూడి విక్రాంత్, మాజీ సర్పంచ్ తల్లాడ ఆది



నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాట్ల సీతారామరాజు, సొసైటీ ఉపాధ్యక్షులు జగన్నాధరాజు, మైనార్టీ నాయకులు ఎస్‌కె ఖాజావలి, దంతులూరి బుజ్జి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ బ్యాంకు నోడల్ ఆఫీసర్‌కు సన్మానం



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్‌లో ప్రస్తుతం నోడల్ ఆఫీసర్‌గా గత 43 ఏళ్లుగా వివిధ హోదాల్లో పదవీ బాధ్యతలు నిర్వహించిన జీజుల కోటేశ్వర్ శనివారం పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా డీసీసీ బ్యాంకు మహాజన సభలో ఆయను వరంగల్ డీసీసీ బ్యాంకు చైర్మన్, టీఎస్ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, సీఈఓ మహ్మద్ వజీర్ సుల్తాన్, జనరల్ మేనేజర్ బొద్దు ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, డీజీఎంలు, ఏజీఎంలు, నోడల్ ఆఫీసర్లు, బ్యాంకు సిబ్బంది, బంధుమిత్రులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోటేశ్వర్ డీసీసీ బ్యాంకుకు చేసిన సేవలను కొనియాడారు. ఆయనకు భార్య వనజ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారి శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

## వర్గ పోరుతో స్థానిక ఎన్నికలలో కలిసొచ్చేనా?

ప్రజాపక్షం/ములుగుప్రతినిధి: వెంకటాపూర్ మండ లంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు నడుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలకే వెంకటా పూర్ మండలంలో వర్గపోరు జరగడం వలన మండ లంలో ఉన్న కార్యకర్తలు అయోమయంలో పడుతు న్నారు. ఇంతకుముందు బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవ త్సరాల కాలంలో వెంకటాపూర్ మండలంలో పూర్తి స్థాయిలో గ్రామాల అభివృద్ధి జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మండల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధిలో ముందుంటుందని అలాగే ములుగు నియోజకవర్గానికి అభివృద్ధి చేసే మంత్రి సీతక్క ఉన్నదని అందరూ అను కున్నారు. కానీ మంత్రికి తెలవకుండానే మండలంలో కాంగ్రెస్ వర్గపోరు జరుగుతుందని సమాచారం. కరోనా కష్టం కాలంలో ఎంఎల్ఏగా సీతక్క ఉన్నప్పుడు ప్రతి గ్రామానికి తిరిగి సీతక్క నిరుపేద కుటుంబాలను అంద రిని కలిసిన విషయం విధితమే. అలాగే కాంగ్రెస్ ప్రభు త్వంలో మంత్రిగా పదవి బాధ్యతలు ఇవ్వడం వలన ములుగు నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని మండల ప్రజలు అనుకుంటున్నారు. కానీ మండలంలో కాంగ్రెస్ వర్గ పోరు రావడం వలన రాబోయే స్థానిక ఎన్నికలలో ఎక్కువ స్థానాలు గెలిచే అవకాశం రాదేమో నని తెలుస్తుంది. వర్గపోరు అవసరం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేస్తే వచ్చే స్థానిక ఎన్నికలలో విజయం సాధించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మంత్రి సీతక్క మండలంలో వర్గపోరు లేకుండా నాయకుల మధ్య ఐక్యమత్యం ఉండే విధంగా చేయాలని కార్యకర్తలు అంటున్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం కల్పించాలి




ప్రజాపక్షం/తొర్రూరు : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ కళాశా లల్లో ఉచిత మధ్యాహ్న భోజనం వసతిని కల్పిం చాలని ఎస్‌సి, ఎస్‌టి గెజి టెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ ప్రభు త్వాన్ని కోరారు. శనివారం తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశా లలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో నారాయణ మాట్లా డుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు పేద మధ్య తరగ తికి చెందిన వారని, ప్రభుత్వం పేద విద్యార్థులను ప్రోత్సహించే దుకు ఉచిత మధ్యాహ్న భోజనంతో పాటు ఉచిత నోటు పుస్తకా లను పంపిణీ చేయాలని, అదే విధంగా కళాశాలల్లో మౌళిక వస తులను కల్పించి విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని ప్రభు త్వాన్ని ఆయన కోరారు. ఈసమావేశంలో సంఘం నాయకులు గంటి రవి, తిరుమలరావు, పి. రవీందర్, పాల్గొన్నారు.

## పెండింగ్ ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి: శని వారం రోజున రెవెన్యూ శాఖ సీసీఎల్‌ఏ ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో శనివారం రోజున నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్ లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పైన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ లో పెండింగ్ లో ఉన్న ధరణి అప్లికేష న్లను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లాలో మండలాల వారీగా గ్రామాల వారీగా ధరణి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలను పరిష్కరించాలని ఇంచార్జీ ప్రిన్సిపల్ సెక్ర టరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇంచార్జీ ప్రిన్సిపల్ సెక్ర టరీ నవీన్ మిట్టల్ గారి ఆదేశాల ననుసరించి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యల పై వచ్చిన దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మండలాల తహసీల్దార్లను ఆదేశించారు. ఈ వీడియో కన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో మహబూబాబాద్ అలివేణి, తొర్రూరు ఆర్డీవో నర్సింహా రావు, వివిధ మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్లోని రెవెన్యూ విభాగానికి చెందిన వివిధ శాఖల సూపరిం డెంట్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



ప్రజాపక్షం/గీసుకొండ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16, 17వ డివిజన్ల పరి ధిలోని వసంతాపూర్, ధర్మారం గ్రామాల్లో ఇటీ వల వివిధ కారణాలతో మృతిచెందిన రాపల్లి సత్యమ్మ, గట్టికొప్పుల ఎల్లమ్మ కుటుంబ సభ్యు లను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పరామర్శించి తన ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట కార్పొ రేటర్ బాబు, నాయకులు గోలి రాజయ్య, సుంకరి శివ, బెంబిరి బాబురావు, పిట్టల రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటార్ క్వాలిటీ టెస్టులు నిర్వహించిన అధికారులు



ప్రజాపక్షం/జనగామ టౌన్ : తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ నందు నాల్గవ తరగతిలో ప్రవేశం కొరకు జిల్లా స్థాయిలో శనివారం స్థానిక ధర్మకంచలోని మినీ స్టేడి యంలో 7 మోటార్ క్వాలిటీ టెస్టులు నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన, క్రీడల అధికారి బి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బోర్డ్ జంప్, 800మీటర్ల రన్, తదితర టెస్ట్‌లను నిర్వహిం చడం జరిగిందన్నారు. 7 మోటార్ క్వాలిటీ టెస్ట్‌లలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి వచ్చే నెల 11వ తేదీన రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపికకు పంపబడున న్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

ప్రజాపక్షం/ జగదేవ్‌పూర్: ప్రభుత్వ పాఠశాలలో మెను ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని జగదేవ్‌పూర్ ఎంపిపి అధ్యక్షులు బాలేషంగౌడ్ ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనీఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ప్రభుత్వం ప్రారంభించిన మధ్యాహ్న భోజనం ం నాణ్యత ప్రమాణలతో విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులు చదువుతారన్న బావనతో మధ్యాహన్న భోజన కార్మికులు విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకోని తాజ కూరగాయాలతో వంటలు చేయాలని కోరారు. అలాగే వంట కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని అన్నారు.

# కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/వేలేరు:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రకమిటీ సభ్యుడు సార వెంకటేష్ డిమాండ్ చేశారు.శనివారం వేలేరు మండలంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు .గీతకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలగూర్చి ఎక్సైజ్ శాఖామాత్యులు జూపల్లి క్రిష్ణారావు,బిసి సంక్షేమ శాఖమాత్యులు పొన్నం ప్రభాకర్‌లకు రాష్ట్ర కల్లుగీత కార్మికుల సంఘం ప్రథినిధులు పలుమార్లు వినతి పత్రం సమర్పించినా ఎలాంటి పురోగతి లేదని,వృత్తి ప్రమాదంలో ఎందరో కల్లుగీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తున్నారని ఇలాంటి వారికుటుంబాలకు పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబ సభ్యులకు పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం కమిటీ సభ్యుడు సార వెంకటేష్,వేలేరు మండలఅధ్యక్షుడు గడ్డం వీరయ్య,వేలేరు గౌడ సంఘం అధ్యక్షుడు బైరి కుమార్,బాల్య రవి,గడ్డం శ్రీనివాస్,బైరి రమేష్,బైరి శ్రీనివాస్,ముంజ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న రైతులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఆయా గ్రామాలలో గత నెల రోజుల నుండి వ్యవసాయ బావుల వద్ద వరుసగా కేబుల్ వైర్ చోరీలతో రైతన్నలు బెంబెలెత్తుతున్నారు. మండలంలోని కోమల్ల, రఘునాథపల్లి, వెంకటాయపాలెంలో గుర్తు తెలియని దుండగులు కేబుల్ చోరీ చేశారు. ఇది మరువకముందే శనివారం తెల్లవారు జామున గోవర్ధనగిరి గ్రామంలో సుమారు 15 మంది రైతులకు సంబంధించిన బోరుకేబుల్ వైర్లను దుండగులు కట్ చేసి వ్యవసాయ బావుల వద్దనే కేబుల్ కాల్చి కాపర్ వైరును దుండగులు ఎత్తుకెళ్లారు. పోలీస్ స్టేషన్‌కు అతి సమీపంలో ఉన్న గ్రామాలనే దుండగులు టార్గెట్ చేస్తూ వరుసగా బోర్ మోటార్ కేబుల్ ఎత్తుకెళ్లడం పోలీసులకు సవాల్‌గా తయారైంది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వర్షాకాలం సమీపించడంతో ఇప్పటికే ఆరుతడి పంటలు సాగుచేసుకుని వరినార్లు పోసుకున్నామని తెలిపారు. పొలం దున్నే సమయంలో గుర్తు తెలియని దుండగులు స్టాటర్ నుండి మోటార్ వరకు కేబుల్ వైర్ కట్ చేసుకుని పోవడంతో వాటికి మరమ్మత్తులు చేసేందుకు సుమారు ఒక్కో రైతుకు రూ.1వేయి నుండి 1500లు ఖర్చవుతుందని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించి కేబుల్ వైర్ చోరీలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు. లేని పక్షంలో పంటలను పండించే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు వేడుకుంటున్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారంజిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఎస్సై సిహెచ్ ఎస్ ఎస్‌ఆర్‌వి ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి, ఎస్సై ని సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కోసం అహర్నిశలు పనిచేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని అన్నారు. పోలీస్ శాఖలో ఎక్కువ కాలం పనిచేసి సేవలు అందించడం అభినందనీయ కొనియాడారు. సుమారు 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్‌ఐ ప్రసాద్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పి సూచించారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, రిజర్వు ఇన్ స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం, పోలీస్ అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, ఏఎస్‌ఐ ప్రతాపరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేష్, రిటైర్డ్ ఎస్సై ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సిద్ధిపేటలో ఎపి డిప్యూటీ సిఎంకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** కొండగట్టు అంజనేయస్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్తున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు సిద్ధిపేటలో పొన్నాల దాబాల వద్ద ఆయన అభిమానులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు, జనసేన పార్టీ కో ఆర్డినేటర్, రాష్ట్ర యూత్ సెక్రటరీ దాసరి పవన్ ఆధ్వర్యంలో పవన్‌కు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ అభిమానులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తు దర్శనంకు వెళ్లారు. కార్యక్రమంలో బండిపల్లి కష్ణ, భానుచందర్, పర్శరాములు, కానాపూరం సాయి, నరేశ్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాస్నరు.

# సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన: ఎస్సై



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని జెడ్చెరువు తాండ గ్రామంలో శనివారం అంగన్వాడి కేంద్రంలో నెలవారి సమీక్ష సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు దారిన పడుతున్నారని మత్తు పదార్థాలకు బానిస కాకుండా గ్రామీణ ప్రాంతాలలో డ్రగ్స్ మత్తు పదార్థాల నిర్మలకే ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అలాగే ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు పాటించలన్నారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు సెల్ ఫోన్లకు ఆకర్షితులు కాకుండా చదువుపై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. ఏదైనా సమాచారం ఉంటే 1930కు మరియు 100 కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి, పోలీస్ ఎఎస్‌ఐ జయపాల్ రెడ్డి, సాయిబాబా, నాగరాజు, అంగన్వాడీ టీచర్లు,లు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవి విరమణ సహజమే: ఎమ్మెల్సీ




**ప్రజాపక్షం/నర్సాపూర్:** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమినని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రగోతం రెడ్డి అన్నారు. శనివారం నరసాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీనివాస్ పదవి విరమణ పొందిన సందర్భంగా పాఠశాల ఆవరణలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ హాజరై ప్రసంగించారు. ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహిస్తే మంచి పేరు సంపాదించుకుంటారన్నారు. అచ్చంపేట పాఠశాలలో విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉద్యోగరీత్యా పాఠశాలకు మంచి సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన సేవలను విద్యార్థులు ఎప్పటికీ మరువలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఎంఈఓ బుచ్చా నాయక్, పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్, ఎంపీ ఓ వైద్యం శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి, ఉపాధ్యాయులు ధన్ సింగ్, తారా సింగ్, చెన్నా నాయక్, సత్యనారాయణ, రమేష్ నాయక్, లాలూ నాయక్, శ్రీనివాస్, జాదవ్, గ్రామస్తులు శ్రీనివాస్ నిరుడు బిక్షపతి, గోవర్ధన్, సాయిలు, కమ్మరి షణ్ముఖ చారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనాన్ని నిర్మూలిద్దాం



**ప్రజాపక్షం/కొహెడః** అంటరానితనాన్ని నిర్మూలిద్దామని కొహెడ ఎస్సై తిరుపతి అన్నారు.సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో అంబేద్కర్ భవనంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంను ఎస్సై తిరుపతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సోదరభావంతో కలిసిమెలిసి ఉండేందుకు ప్రతినెలా ఒక గ్రామంలో ప్రభుత్వం పౌర హక్కుల దినోత్సవం దళిత వాడల్లో నిర్వహిస్తున్నారని,దళితులకు గ్రామాల్లో వివక్ష జరిగిన అంటరానితనంగా వ్యవహరించిన వాటి పరిష్కారానికి సరైన వేదికగా ఈ పౌరహక్కుల దినోత్సవం ఉపయోగించుకొని అధికారులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమంను ప్రభుత్వం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్‌ఐ సురేందర్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ మైపాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వేంకటేశం, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, మాజీ జెడ్పిటిసి పాల్గొన్నారు

# బచ్చు రాజుపల్లిలో పౌర హక్కుల దినోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామంలోని హరిజనవాడ అంగన్వాడి కేంద్రం ఆవరణలో శనివారం స్థానిక ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌ఐ గంగాధర్ గౌడ్, ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. అదేవిదంగా ఆన్ లైన్ బెట్టింగ్‌ల ద్వారా యువత చెడు దారిన పడుతున్నారని. పిల్లలను సెల్ ఫోన్ నుండి దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. సెల్ ఫోన్ లోని ఆన్ లైన్ గేమ్ లతో యువకులు డబ్బులకు ఆశపడి అప్పుచేసి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆన్ లైన్ మోసాలకు యువత మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యాదవ లక్ష్మి, పోలీస్ సిబ్బంది ఏఎస్‌ఐ జైపాల్ రెడ్డి, సాయిబాబా, నాగరాజు, వార్డెన్ శ్రీనివాస్, డిబిఎఫ్ అధ్యక్షులు దుబాసి సంజీవ్,పాల్గొన్నారు.

# సూపర్ వైజర్‌గా ప్రమోషన్‌పై బదిలి రమాదేవి



**ప్రజాపక్షంవేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్‌లో గత పదమూడు సంవత్సరాలు ఎఎన్‌ఎం గా విధులు నిర్వహించిన కె రమాదేవి ఐనవోలు మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు సూపర్‌వైజర్‌గా ప్రమోషన్‌పై బదిలీకాగా శనివారం వేలేరు ప్రాథమిక ఆరోగ్యసిబ్బంది ఘనంగా వీడుకోలు పలికిశాలువాతో సత్కరించారు ఈసంధర్భంగా రమాదేవి మాట్లాడుతూ వేలేరు మండలంలో గత పదమూడు సంవత్సరాలుగా పేషెంట్లకు సేవలు చేయడం వలననే సూపర్ వైజర్‌గా ప్రమోషన్ వచ్చిందని ఈప్రమోషన్ నాసేవలకు మరింత బాధ్యతను పెంచినందుకు సంతోషంగా ఉందని అన్నారు కార్యక్రమంలో డా,నవీన్‌కుమార్, డా,వైశాలిని, హెఇఒ వెంకటేశ్వర్లు, సూపర్‌వైపజర్ కుమారస్వామి, స్టాఫ్‌నర్స్ రాణి, ఫాన్మసిస్ట్ విజయ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతు రాజ్యస్థాపన



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతురాజ్యస్థాపన సాధ్యం అవుతుందని కాంగ్రెస్ ఓబిసి మండలఅధ్యక్షుడు గంటె రాజ్‌కుమార్ బాదవ్ అన్నారు .శనివారం ధర్మసాగర్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు పరుస్తోందని అందులోబాగంగానే రైతులకు రుణమాఫి ఒకేసారి రెండు లక్షల రూపాయలు,సకాలంలో ఎరువులు,విత్తనాలు పంపిణీచేయడంతో రైతులు ఆనందోత్సహాంతో ఉన్నారని,స్థానిక ఎంఎల్ఏ కడియం శ్రీహరి,స్టేషన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరల సహాయ సహకారాలతో నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి జరుగుతోందన్నారు.శనివారం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాకు వచ్చి అభివృద్ధి పనులను పరిశీలించడంతో నియోజకవర్గం అభివృద్ధి చేందుతుందని నియోజకప్రజలలో ప్రజలల్లో ఆశలు చిగురిస్తున్నాయని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని దర్దేపల్లి గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరేలా చూడాలన్నారు. నియోజకవర్గంలోని గ్రామగ్రామాన స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని, ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు భూముల దండయ్య, మాజీ సర్పంచ్ జలగం కుమార్, ఎంపీటీసీ మంద వీరలక్ష్మి , సోమయ్య, రామచంద్ర సోమయ్య, నరేష్,పాల్గొన్నారు.

## బేకరీ యజమానికి రూ.10 వేల జరిమాన



**ప్రజాపక్షం/గజ్వేల్:** మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో కుళ్ళిపోయిన కేకులు, కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ విక్రయిస్తున్న బేకరి యజమానికి రూ.10 వేల జరిమానా విధించినట్లు కమిషనర్ నరసయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత నియమాలు పాటించకపోతే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆహార పదార్థాలు, తినుబండారాలు నిలువ చేసినా, కుళ్ళిపోయిన ఆహార పదార్థాలను అమ్మినా మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజ్ఞాపూర్ లోని బెంగళూరు అయ్యంగార్ బేకరీలో నాసిరకంతో కుళ్లి పోయిన కేకులు, కాలం చెల్లిన కూల్ డ్రింక్ లను విక్రయిస్తుండగా కొనుగోలుదారు నుండి ఫిర్యాదు రావడంతో తనిఖీ చేసిన బేకరీ యజమానికి రూ.10 వేల జరిమానా విధించినట్లు స్పష్టం చేశారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయించాలని, లేని పక్షంలో 2019 మున్సిపల్ చట్టం ప్రకారం ఆహార భద్రత కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయుల బదిలీల్లో అవకతవకలకు తావుండకూడదు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఉపాధ్యాయుల బదిలీల్లో అవకతవకలకు తావుండకూడదని జిల్లా పిఆర్‌టియూ ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న బదిలీలు షెడ్యూల్డ్ ప్రకారం నిర్వహించాలని,ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా ముఖ్యంగా స్పౌస్ పాయింట్లు వాడుకునే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.ఈ విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులందరూ విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి కృషి చేయాలని,పదవ తరగతి ఉత్తీర్ణతా శాతం పెంచి రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.అనంతరం జిల్లా విద్యాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఎం రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఎల్కటి శరత్, కురుసం అశోక్ కుమార్, మల్లేశం, పెంటి శ్యామ్,కురుసం అనీల్, రామకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

## యువత ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన బావడ్లపెల్లి ఉప్పలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా గ్రామానికి చెందిన రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు అంకం రాజు, సభ్యులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జొన్నగోని రవీందర్, బోగం అనూప్, అక్తర్ పాల్గొన్నారు.

# ఇన్‌స్టాగ్రామ్‌లో మాయమాటలు, శంకర్‌పై రేప్ కేసు

**ప్రజాపక్షం/కమలాపూర్:** ఇంస్టాగ్రామ్ లో అమాయక ఆడపిల్లకు మాయమాటలు చెప్పి మోసం చేసిన మల్లొడ్డి శంకర్ (23)అనే వ్యక్తిపై రేప్, ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించినట్లు కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 23న కమలాపూర్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఒక వ్యక్తి (బాధితురాలు మేనమామ)తన మేన కోడలు ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఏటో వెళ్ళిపోయిందని, ఆమె ఆచూకీ దొరకడం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి తప్పిపోయిన అమ్మాయిని (బాధితురాలు) వెతికి పట్టుకొన్నామని అన్నారు. అట్టి అమ్మాయి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇంస్టాగ్రామ్ లో బాధిత అమ్మాయికి మాయ మాటలు



చెప్పి శారీరకంగా లోబర్చుకున్నాడు. కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ మండలం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన మల్లొడ్డి శంకర్ తండ్రి అమృత్ వయస్సు 23 సంవత్సరాలు, కులం ఎస్‌సి అను అతనిపై రేప్, ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అతడిని రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... ఫోన్లను ఉపయోగించేటప్పుడు తమ పిల్లలు ఫోన్లలో ఏం చేస్తున్నారని, దానిపై నిఘా ఉంచాలని,వారి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోని ఇలాంటి వారి వలలో పడకుండా ఉండాలని సూచించారు. మొబైల్ వాడకం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని అన్నారు. యువత ప్రేమ పేరుతో వారి జీవితాలు నాశనం చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రులకు మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అనేక కష్టాలు పడి లక్షల రూపాయలు వెచ్చించి ఉన్నతమైన చదువులు చదివిస్తే భవిష్యత్తు చూడకుండా ప్రేమ మాయలో పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని యువత మేలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కామన్ స్కూల్ విధానమే ప్రభుత్వ పాఠశాలలకు రక్ష

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పేద విద్యార్థులకు విద్యనందించే ప్రభుత్వ పాఠశాలలు మున్ముందు కొనసాగాలంటే కామన్ స్కూల్ విద్యావిధానమే మేలని డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కూనూరు ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు సీర్లంచ రాజేందర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం జరుగగా కార్యక్రమానికి హాజరైన లింగారెడ్డి మాట్లాడుతూ ఉన్నవారికి, లేనివారికి ఒకే రకమైన విద్యనందించే కామన్ స్కూల్ విధానం గల పాఠశాలలు మన దేశానికి ఎంతో అవసరమని 60 ఏళ్ల క్రితమే ప్రముఖ విద్యావేత్త కొఠారి అభిప్రాయపడుతూ ఆ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారని పేర్కొన్నారు. కానీ పాలకులు పటిష్టమైన ప్రణాళిక రూపొందించకపోవడంతో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలంటే ఒక రకమైన చులకన భావం ఏర్పడిందన్నారు. రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ వెంగళ్‌రెడ్డి



మాట్లాడుతూ ఒక దేశం అన్ని విధాలుగా సర్వనాశనం కావాలంటే యుద్ధాలే చేయనక్కర్లేదని, విద్యావిధానాన్ని పట్టించుకోకుండా ఉంటే చాలన్నారు. ఫిన్లాండ్, న్యూజిలాండ్ వంటి దేశాలు విద్యా విధానానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయన్నారు. అందుకే ఆయా దేశాలు అన్ని రంగాలలో బాగుపడుతున్నాయన్నారు. ఉపాధ్యాయుడు బోధనకే పరిమితం కాకుండా విద్యార్థులతో మమేకమై పనిచేసినపుడే విద్యార్థుల టాలెంట్ పెరుగి మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన శ్రీలంక దేశస్తులు



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న శ్రీలంక దేశానికి చెందిన 30 మంది జర్నలిస్టులు, అధికారుల శిక్షణలో భాగంగా రామప్ప దేవాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్‌లు వారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట ఎంసిహెచ్‌ఆర్‌డి అధికారులు సురేష్, రవి, తదితరులు ఉన్నారు.

## మండల అధ్యక్షులుగా శివకుమార్

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాలు మేరకు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల శాఖ అధ్యక్షులుగా గంపల శివకుమార్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ప్రకటించారు.



పేద ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం మండల అధ్యక్షుడు నియమితులైన గంపల శివకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకి ఈ పదవి కట్టబెట్టిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ని మండలంలో, జిల్లాలో బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. మండలంలో అన్ని గ్రామ కమిటీలను పూర్తిచేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని స్పష్టం చేశారు.

## నాణ్యతతో కూడిన ప్రగతి శ్రేయోదాయకం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఏ సంస్థలైనా నాణ్యతతో కూడిన ప్రగతి శ్రేయోదాయకమని లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి జనగామలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ సంస్థలో కూడా



నాణ్యతతో కూడిన ప్రగతి జరుగాలని అదే శ్రేయోదాయకమన్నారు.వెంకట్‌రెడ్డి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగిన 106వ అంతర్జాతీయ లయన్స్ మహాసభలో అవిభక్త వరంగల్ జిల్లా ప్రాంతానికి చెందిన 320 ఎఫ్ జిల్లా గవర్నర్‌గా పదవి ప్రమాణ స్వీకారం చేసి వచ్చిన సందర్భంగా జనగామ ప్రాంతానికి 7,8 రీజియన్‌ల లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా అభినందన సభకు 8వ రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా గవర్నర్ మాట్లాడుతూ జిల్లా ప్రణాళిక అమలుచేయుటలో సభ్యులందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 7వ రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్‌రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు కె గోవిందరాజ్, డాక్టర్ డి లవకుమార్‌రెడ్డి, డాక్టర్ కె రాజేందర్‌రెడ్డి, టి లక్ష్మి నరసింహారావు, కన్న పరుశరాములు, సెకండ్‌వైస్ గవర్నర్ లయన్ నరహరి, సుధాకర్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ కదిరె రాజశేఖర్‌రెడ్డి, పూర్వ రీజియన్ చైర్మన్‌లు ప్రభాకర్ రావు, నర్సిరెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** భారీగా గంజాయి పట్టివేత ఏజెన్సీ గ్రామీణ ప్రాంతంలో కలకలం రేపుతుంది. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో రూపాయలు 4 లక్షల విలువైన గంజాయిని పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని అటవి శాఖ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం 1:30 ప్రాంతంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏటపాక మండలంలోని గుండాల కాలనీ గ్రామానికి చెందిన పిల్లం వీర్రాజు 29 సంవత్సరాలు, తండ్రి సోమరాజు వృత్తిరీత్యా పెయింటర్ గా పనిచేస్తూ, నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న క్రమంలో అనుమానస్పదంగా పోలీసులను చూసి పారిపోతుండగా నింధితుడిని అదుపులోకి తీసుకొని విచారించి తనిఖీ చేపట్టగా, రూపాయలు నాలుగు లక్షల విలువ గల 16 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఏఎస్పీ కార్యాలయం ఆవరణలో శని



వారం గంజాయి తరలిస్తు కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని మొత్తం మాఫియా గంజాయి సరఫరా చేస్తూ రాత్రికి రాత్రే కోట్లకు పడగలెత్తుతున్న గంజాయి కేటుగాళ్లపై ఎప్పటికప్పుడు పోలీసులు వాహన తనిఖీలు చేస్తూ వారి ఆట కట్టిస్తున్నారు. గంజాయి డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో గ్రామాలలోకి మత్తు వాసన రాకుండా పోలీసులు పట్టిష్ట చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్కే తాజుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ రామారావు, పోలీసులు గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి రూ.25వేల విరాళం అందజేసిన జడ్పీటీసీ



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం పాంబండ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి శివ్వంపేట జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా రూ. 25వేల సొంత డబ్బులను గ్రామస్థులకు విరాళంగా అందజేశారు. మండలంలో తనవంతు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తాను పాంబండ గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి,యాదగిరి, కృష్ణ, సత్తయ్య, మానెయ్య ఉన్నారు.